# పదో తరగతి మాదిరి ప్రశ్నాపత్రం జులై 2020

## తెలుగు పేపర్– I & II

సమయం: 3 గం.15ని. గరిష్ఠ మార్కులు: 100

విద్యార్థులకు సూచనలు:

1. ప్రశ్నాపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నాపత్రం చదువుకొనుటకు 15 నిముషాలు, జవాబులు రాయుటకు 3 గంటలు సమయం కేటాయించబడినది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలను సమాధానపత్రంలోనే రాయాలి.

### విభాగము– I మార్కులు: 32

1. అవగాహన – ప్రతిస్పందన

కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1×8= 8 మార్కులు

1. సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమి గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికొటిముందటన్
సరసముగానటింపగ నిశాసతికెత్తినక్రొత్తతోపు బెం
వెరయన నొప్పె సాంధ్యనవ దీర్పితి పశ్చిమ దిక్తటంబునన్.

(లేదా)

శివరాజంతట మేల్మిసుంగుదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామిని బోలు నాయవన కాంతారత్నమున్ భక్తిగౌ
రవముల్ వాఱగ జూచి పల్కె వనితారత్నంబుతీభవ్యహైం
దవ భూజంగమపుణ్యదేవతలు మాతా! తప్పుసైరింపుమీ.

2. నీరముతప్తలోహమున-----------------
-------------------------------------
-------------------------------------
-----------------నుత్తము గొల్చువారికిన్.

(లేదా)

వేదపురాణశాస్త్ర-----------------------------
----------------------------------------
----------------------------------------
-----------------------------ఘల్లుఘల్లనన్.

3. రామాయణంలోని ఒక కాండ నుంచి ఇచ్చిన కింది సంఘటనలను వరక్రమములో రాయండి.

మార్కులు: 8

అ) ప్రజానురంజకంగా పరిపాలించాడు శ్రీరాముడు

ఆ) సేతువుకట్టడం ఐదు రోజుల్లో పూర్తి అయింది

ఇ) సీతను స్వీకరించుటకు రాముడు నిరాకరించాడు

ఈ) హనుమంతుని గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు శ్రీరాముడు

4. కింది పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగు సమాధానం రాయుము. 4×2= 8

రామాయణ, భారతాలు భరతజాతి ప్రపంచానికి అందించిన ఇతిహాసాలు. ఇతిహాసం అంటే ఇంతకుముందు జరిగినదని అర్థం. రామాయణం మానవ ఆదర్శ జీవనాన్ని కళ్ళకు కడితే మహాభారతం మానవ జీవితంలోని మంచి చెడులను విశ్లేషిస్తుంది. వాల్మీకి వ్యాసమహర్షులు ప్రపంచానికి అందించిన కానుకలు ఇవి. రెండింటి కథలో, కథనంలో తేడాలున్న ఉపదేశం ఒకటే. ధర్మం జయిస్తుందని తెలపడం. మహాభారతంలోని అంతర్గత గ్రంథం భగవద్గీత. కృష్ణుడు అర్జునునికి దీనిని ఉపదేశించాడు. మానవ జీవిత మూల్యాలను అద్భుతంగా తెలుపుతుంది భగవద్గీత. మధ్యయుగాలలో వెలువడిన మహాగ్రంథం పంచతంత్రం. విష్ణుశర్మ పశుపక్ష్యాదుల పాత్రలతో కథలను చెప్పించి మూర్ఖులైన రాజకుమారులను వివేకవంతులుగా మార్చిన ఇతివృత్తం పంచతంత్రం.

ప్రశ్నలు:

అ) ఇతిహాసం అంటే ఏమిటి?

ఆ) మానవ జీవితంలో మంచి చెడులు విశ్లేషించే గ్రంథం ఏది?

ఇ) మహాభారతంలోని అంతర్గత గ్రంథం ఏది?

ఈ) పంచతంత్రం రచించినది ఎవరు?

విభాగం – **II** మార్కులు: 36

**వ్యక్తీకరణ – సృజనాత్మకత** **3×4= 12**

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.

5. 'మాణిక్యవీణ' పాఠ్యాంశ రచయితను గూర్చి నీకు తెలిసిననది వ్రాయుము?

6. 'పీఠిక' ప్రక్రియను పరిచయం చేయండి?

7. మందక పాత్ర స్వభావంను రాయండి?

కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాల్లో జవాబులు రాయండి. **3×8= 24**

8. హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని వివరింపుము?

(లేదా)

అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి?

9. భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకము అని నీవు ఎలా చెప్పగలవు?

(లేదా)

సీతాన్వేషణ వృత్తాంతమును వివరింపుము?

10. పల్లెటూరిలోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలు వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయుము?

(లేదా)

నేడు విజృంభిస్తున్న 'కరోనా' వాధి నివారణకు తీసుకొనవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ కరపత్రం తయారు చేయండి?

విభాగం – **III**

భాషాంశములు మార్కులు: 32

11. శివాజీ కళ్యాణ దుర్గాన్ని జయించాడు 1×2=2మా॥

వీరులకు సాధ్యము కానిది లేదుకదా!

పై వాక్యములయందుగల అలంకారమును గుర్తించి రాయండి.

12.‘‘అనవుడు నల్లన నవ్వికమలాననయిట్లను లెస్సగాక యో 1×2=2మా।।
పద్యపాదానికి గణవిభజనచేసి ఏ ఛందస్సు గుర్తించండి?

కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి.

13. అ) అజంతా, ఎల్లోరా గుహలు చిత్రకళలకు కాణాచి 1×1=1మా।।
గీత గీసిన పదానికి అర్ధం రాయండి?

ఆ) విద్యార్థులు పరీక్షలకు ఆయత్తమవుతున్నారు 1×1=1మా।।
గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించి విడిగా రాయండి?
అ) సిద్ధపడు ఆ) ఆవేశపడు ఇ) తొందరపడు ఈ) తపనపడు

14. అ) రాత్రివేళ కౌముది మనకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. 1×1=1మా।।
గీత గీసిప పదానికి పర్యాయ పదాలు రాయండి?

ఆ) దేహము నకు తగిన వ్యాయామం అవసరం 1×1=1మా।।
గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి?
అ) శరీరము, కాయము ఆ) జీవము, మోహము
ఇ) తరువు, తనువు ఈ) దేహము, మోహము

15. అ) విన్నాణము పెంచుకోకపోతే భవిష్యత్తు అంధకారమవుతుంది. 1×1=1మా।।
గీత గీసిన పదానికి ప్రకృతి రూపం రాయండి.

ఆ) సిరి ఉందని గర్వపడరాదు.
గీత గీసిన పదానికి ప్రకృతిరూపం గుర్తించి విడిగా రాయండి? 1×1=1మా।।
అ) విరి ఆ) గురి ఇ) శ్రీ ఈ) కేసరి

16. అ) చతుర్విధపురుషార్థములలో ధర్మము మొదటిది. 1×1=1మా।।
గీత గీసిన పదానికి వికృతి రూపాన్ని రాయండి?

ఆ) మన గర్వము మన అభివృద్ధిని ఆటంకపరుస్తుంది. 1×1=1మా॥
గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి?
అ) గౌరవము ఆ) గారము ఇ) గరువము ఈ) గోరవము

17. దివసేంద్రుడు పడమటి కొండల్లో అస్తమించాడు. 1×1=1మా॥
గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి?

18. భక్త+ఆలు సంధి కలిపి రాయండి? 1×1=1మా॥

19. ఓ మునీశ్వరా! ఈ పట్టణాన్ని శపించవద్దు అని పార్వతీదేవి వ్యాసుని మందలించింది.
గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడదీసి రాయండి? 1×1=1మా॥

20. చిత్రగ్రీవం తండ్రి పక్షి గిరికీలమొనగాడు 1×1=1మా॥
గీత గీసిన సమాస పదానికి విగ్రహవాక్యం రాయండి?

21. తెలుగు భాష మృధుమధురమైనది. 1×1=1మా॥
గీత గీసిన పదము ఏ సమాసమో రాయండి?

22. ద్వంద్వ సమాసమునకు ఉదాహరణను గుర్తించి విడిగా రాయండి? 1×1=1మా॥
అ) నలుదెసలు ఆ) అన్నదమ్ములు ఇ) బాహుబలులు ఈ) పావురాలు

23. శ్రద్ధాసక్తులు కల్గిన విద్యార్థి ఉన్నత స్థాయిని పొందగల్గుగాడు. 1×2=2మా॥
పై వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి?

24. 'భగీరథప్రయత్నం' జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి?1×2=2మా॥

25. 'పురిటిలోనే సంధి కొట్టడం' ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో వివరిస్తూ రాయండి? 1×2=2మా॥

26. 'జీవనము బుద్బుద ప్రాయము' 1×1=1మా॥
పై వాక్యానికి సరియైన ఆధునిక భాషాపరివర్తనమును గుర్తించి రాయండి?

27. ప్రజలందరూ భౌతికదూరం పాటిస్తూ మాస్కులు ధరిస్తున్నారు. 1×1=1మా॥
పై వాక్యానికి వ్యతిరేకార్ధక వాక్యాన్ని రాయండి?

28. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి? 1×1=1మా॥
అ) భోజనం చేసి ఆ) భోజనం చేయక ఇ) భోజనం చేస్తూ ఈ) భోజనం చేస్తే

29. 'వరిచేలో కుప్పలు వేశారు' 1×1=1మా॥
పై కర్తరీ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా మార్చి రాయండి?

30. 'వ్యాసుడు భిక్షాపాత్రను పగులకొట్టాడు' 1×1=1మా॥
ఈ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా మార్చినప్పుడు ఇలా వుంటుంది.
వ్యాసుని చేత భిక్షాపాత్ర----------ఖాళీ పూరించి రాయండి.

31.'కరోనా ఇక్కడ నుంచి వెంటనే వెళ్లు'. ఇది ఏ రకమైన వాక్యమో రాయండి? 1×1=1మా॥

32. వానలు కురిస్తే పంటలు పండుతాయి' ఇది ఏ రకమైన వాక్యం? 1×1=1మా॥

33. 'కాశీలో గంగ ప్రవహిస్తుందో లేదో' ఇది ఏరకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి?
అ) శత్రర్ధకవాక్యం ఆ) ఆశీర్వార్ధకవాక్యం 1×1=1మా॥
ఇ) సందేహార్ధకవాక్యం ఈ) నిశ్చయార్ధకవాక్యం